నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్ గురువారం 15,మే 2025

# విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణి

### ఆర్ట్ అఫ్ గివింగ్ పేరుతో సేవా కార్యక్రమాలు..

### ఆర్ట్ అఫ్ గివింగ్ తెలంగాణ రాష్ట్ర ఆర్డినేటర్ శివ కుమార్..

**కల్వకుర్తి,మే 14,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి పట్టణంలో "ఆర్ట్ ఆఫ్ గివింగ్" పేరుతో స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అవరణంలో ప్రయాణి కులకు మజ్జిగ పంపిణి కార్యక్రమం చేసారు."నైబర్ గుడ్" అనే నినాదంతో ప్రొఫెసర్ అచ్యుత్ సమంత గారి పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరడంతో సేవ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి లో మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ శివ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సేవ చేయడం మా బాధ్యత అని ప్రతి ఒక్కరిలో సామాజిక సేవను అలవాటు చేయడానికి ప్రయత్నిస్తాము అని యువత సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుంది అని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, నర్సింహా, శివ రామ కృష్ణ,సేవ బృందం సభ్యులు సాయి కుమార్, లక్ష్మి నరసింహ, మణిదీప్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మల్లూరు గుట్ట వద్ద అన్నప్రసాద వితరణ

**మంగపేట, మే 14(నవభూమి ):**మంగపేట మండలం మల్లూరు హేమాచల లక్ష్మి నర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా అర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మల్లూరు గుట్ట వద్ద బుధవారం గుట్టకు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంతుల కృష్ణమూర్తి జిల్లా కోశాధికారి పాలడుగుల చంద్రశేఖర్ మండల అధ్యక్షులు సిద్దంశెట్టి కనకరావు మండల కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్ నెరేళ్ల శ్రీనివాస్ బచ్చు రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాక్ సొసైటీ ఇసుక క్వారీ పర్మిషన్ రద్దు చేయాలి

### ఐటీడిఏ పీఓకు వినతి పత్రం అందజేసిన సమ్మక్క సారక్క సొసైటీ సభ్యులు

**మంగపేట, మే 14(నవ భూమి):** అర్హత లేని మ్యాక్ సోసైటీకి అధికారులు ఇచ్చిన ఇసుక క్వారీ నిర్వహణ బాధ్యతల ను వెంటనే రద్దు పర చి అర్హత కలిగిన పగి డిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రా క్టర్ సహకార సం ఘంకు బాధ్యతలు ఇవ్వాలని ఏటూరు నాగారం ఐటీడిఏ పీఓకు వినతి పత్రం అందజేశారు.మంగపేట మండలం వాడగూ డెం పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక సోసైటీ సం ఘంకు పిసా గ్రామ సభలో అడిట్ లేదనే కారణం చూపించి 25 మంది ఉన్న మ్యాక్ సోసైటీకి గ్రామనికి వచ్చిన రెండు ఇసుక రీచ్ లను అర్హత లేని మ్యాక్ సోసైటీకి అధికారులు ఆమో దం తెలిపారని వారు అన్నారు.అర్హత లేని మ్యాక్ సోసైటీకి ఇచ్చిన రెండు రీచ్ లను రద్దు చేసి మరల పిసా గ్రామ సభను నిర్వహిం చాలని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక సోసైటీ సభ్యు లు వినతి పత్రంలో కోరారు.

## 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### వాల్ పోస్టర్ ఆవిష్కరణలో సీఐటియు నేత మల్లేశ్

**మిర్యాలగూడ నవభూమి మే 14:-** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. బుధవారం రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల ద్వారా కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాదని విమర్శించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. 20న సమ్మెలో భాగంగా సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణగంటి రామచంద్ర హమాలీ వర్కర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అవినీతికి తావులేదు

◆ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ◆ రూ.2 కోట్ల 65 లక్షల అభివృధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

◆ ముందస్తు ప్రణాళికతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం◆ అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వం

**పాల్వంచ మే 14 నవభూమి ప్రతినిది:** నియోజవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచి కంటి నగర్, పాలకోయ తండా, నవభారత్, జగ్గు తండా, గోవర్ధనగిరి కాలనీ, కొమ్ముగూడెం గొల్లగూడెం, సీతారామపట్నం, ప్రియదర్శిని కాలనీలో రూ: 2 కోట్ల 65 లక్షల నిధులతో సీసీ రోడ్డు లు, సీసీ డ్రైన్ ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో నియోజవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. బస్తీలు, గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వని నియోజకవర్గంలో ప్రతి బస్తీలో, గ్రామంలో రోడ్లు డ్రైన్ లు నిర్మించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రారంభ మైన పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని అన్నారు. గడిచిన ఏడాది కాలంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అదుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు, చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, రెహమాన్, కరీం, అహ్మద్ జానీ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, మాజీ సర్పంచ్ భూక్యా విజయ కుమార్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, రాజేష్, జిలానీ, శంకర్ నాయక్, రవి, రాంబాబు, బాలు, కుమార్, ప్రసాద్, తంతానపల్లి వెంకన్న, జలీల్, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, సిపిఎం జిల్లా నాయకులు అన్నారపు సత్యనారాయణ, దొడ్డ రవి, తులసీరామ్, కే సత్య, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్ ఏడి, మిషన్ భగీరథ ఏడి, పట్టణ మండల ఆర్ఐ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌నే రాంగ్ ట్రాక్ పట్టిస్తున్నారా?

◆ ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్ల మాటే ఫైనల్◆ మణుగూరులో రైతుల నిలువు దోపిడీ ◆ మాటలకే పరిమితమవుతున్న అధికారుల ఆదేశాలు◆ ఇబ్బంది పడుతున్న అన్నదాతలు


నవభూమి
కలెక్టర్ గారు..
మణుగూరులో రైస్ మిల్లర్ల రైతుల దోపిడి కాస్త చూడరా!
- తరుగుకు ఒప్పుకుంటేనే..
- ధాన్యం దింపుకొంటారంటా!
- ఒక్కసారిగా పాటిత్తరంతో ధర తగ్గింపు
- నిర్వాహకులే మధ్యవర్తులు
- మిల్లర్ల కొర్రీలు.. రైతుల పర్దీలు
- అధికారుల స్పందన కరువు

**మణుగూరు మే 14 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లో రైస్ మిల్లర్లు జిల్లా కలెక్టర్ నే రాంగ్ ట్రాక్ పట్టిస్తున్నారా? చూస్తుంటే నిజమేనని అనిపిస్తుంది. ధాన్యం కొనుగోళ్లలో రైస్‌మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నల్లగింజ, తాలు ఉన్నదంటూ సాకులు చెబుతూ మిల్లులకు చేరిన ధాన్యంలో క్వింటాల్‌కు ఐదు కిలోల నుండి ఎనిమిది కిలోల దాకా కోతలు పెడుతూ అన్నదాతలను మోసం చేస్తున్నారు. కోతలు లేకుండా కొనాలని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నా.. పట్టించుకోకుండా మేం చెప్పిందే ఫైనల్ అంటూ మిల్లర్లు రెచ్చిపోతున్నారు. పినపాక నియోజకవర్గం అంతటా మిల్లర్ల మాయాజాలంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెనక్కి తీసుకెళ్లలేక రైతులు నష్టపోవాల్సి వస్తున్నది.సహకార దోపిడీ.. రైతులను ముంచేస్తున్న సంఘాలు పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు డీసీఎంఎస్, జీసీసీ రైతులను నిలువునా ముంచుతున్నాయి. అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లో సహకార సొసైటీల వత్తాసుతోనే దోపిడీ మొదలు అయ్యి రైస్ మిల్లర్లు తాలు, తేమ పేరుతో దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తూ దళారుల కంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ఎక్కువ దోచుకుంటున్నారన్నారు. బస్తాకు 5 కిలోల నుంచి 8 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. సొసైటీ ద్వారా ధాన్యం మిల్లుకు చేరినాక ఐదు కేజీల తారం ఒప్పందంతో రైతులకి కాటా పెట్టుకున్న తర్వాత మిల్లర్ కొర్రితోని ఎనిమిది కేజీల కింటాకి ఇస్తేనే దిగుమతి చేస్తాం అని సొసైటీ సభ్యులు రైతులను ఒప్పించిన తీరు మండలంలో కాకలరేపుతున్నాయి. ఒక క్వింటాకి ఎనిమిది కేజీలు రైతు దగ్గర నుంచి తీసుకుంటే కేజీకి 23 రూపాయలు చొప్పున 8 కేజీలకి 184 రూపాయలు రైతు నష్టపోతుంటే స్థానిక రైస్ మిల్లర్లుకి సొసైటీ వత్తాసు పలుకుతుంటే ఒక క్వింటాకే 184 రూపాయలు చొప్పున ఒక లారీ లోడు మీద ఎన్ని డబ్బులు తీసుకుంటున్నారు. అంతా ఎటు చేరుతున్నాయో ధాన్యం పంపించే కేంద్రాల సంబంధించిన సభ్యులు, అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది దీనిపై కలెక్టర్ ఏం సమాధానం చెబుతారు రాని ప్రశ్నిస్తున్న రైతులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైస్ మిల్లర్ల ఆగడాలని స్వస్థి చెప్పాలని కోరుతున్నారు. తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.కచ్చితంగా మిల్లింగ్ చేసేలా.. లేదా రైస్ మిల్లు లైసెన్సు రద్దు చేయాలి.మిల్లులు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించకుండా మార్కెట్లో అమ్ముకుని సొమ్ము చేసుకోవడం, ఏళ్లకేళ్లు బకాయిలు అలానే ఉండటం వంటి సమస్యలకు చెక్ పెట్టేలా.. ప్రభుత్వం ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వల్ల కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్) చేయలేమంటూ మొండికేస్తున్న మిల్లర్లను దారికి తెచ్చేలా చర్యలు చేపట్టింది. ధాన్యం సేకరణ, కస్టమ్ మిల్లింగ్కు సంబంధించి... 2015, 2016లలో విడుదలైన 18, 36 జీవోలు, వాటికి సవరణ చేస్తూ 2023 అక్టోబర్లో జారీ చేసిన జీవో నంబర్ 25ను ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ఈ జీవో ప్రకారం రాష్ట్రంలోని ప్రతి రైస్ మిల్లు దాని కెపాసిటీలో కనీసం 50శాతం మేర ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ చేయాల్సి ఉంటుంది. లేదంటే మిల్లు లైసెన్స్ రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. దీనితో కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని దించుకోమని మిల్లర్లు మొండికేసే పరిస్థితి తప్పనుంది.

# రామవరం తీరు మారకుంటే చర్యలు తప్పవు

జీఎం శాలెం రాజు

**రుద్రంపూర్ మే 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామవరం కేవలం సంస్థ రికార్డులో మాత్రమే పేరు ఉంటూ విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగుల వల్ల సంస్థకు ఉపయోగం ఉండదని, ఉత్పత్తి లక్ష్యాలను సాధించే, రికార్డు నెలకొల్పే ఉద్యోగులు కావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు అన్నారు. బుధవారం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బయట నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. చాలామంది సంవత్సరానికి కనీసం వంద మస్టర్ల కంటే తక్కువగా డ్యూటీలు చేస్తున్నారని, దీనివల్ల ఇటు సంస్థతో పాటు, మీ కుటుంబ సభ్యులు కూడా నష్టపోతున్న విషయాన్ని గమనించాలన్నారు. మరికొందరు ఇక్కడ డ్యూటీలకు గైర్హాజరవుతూ దుబాయ్, సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇతర సంస్థలలో పని చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఉద్యోగం వద్దు అనుకునేవారు, ఎందుకు జాయిన్ అయ్యారని మీ వల్ల ఇంకోకరి ఉపాధి పోయిందన్నారు. సంస్థలో ఒక నెల పూర్తి డ్యూటీ చేస్తే కేవలం అలయన్స్ ద్వారా సుమారు రూ.20వేల వరకు సంస్థ చెల్లిస్తుందని, దేశంలో ఏ సంస్థలో లేనటువంటి సదుపాయాలు సింగరేణి కల్పిస్తుందని తెలిపారు. కేవలం ఏరియాలోని పీవీకే ఫైవ్ ఇంక్లైన్ లో 700 మంది విధులకు హాజరు కావలసి ఉండగా సగటున రోజుకు 342 మంది గైర్హాజరవుతున్నారని ఇలా అయితే సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఎలా సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే చాలాసార్లు కౌన్సిలింగ్ ఇచ్చామని అయినా చాలా మందిలో మార్పు రావడంలేదని ఈసారి నిర్ణయం చాలా కటవుగా ఉంటుందని హెచ్చరించారు. ఏరియాలో ఈరోజు 329 మంది కౌన్సిలింగ్ ఇస్తున్నామంటే గైర్హాజరు తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి నాయకుడు గట్టయ్య, ఏజెంట్ బూర రవీందర్, పివికే మేనేజర్ శ్యాంప్రసాద్, వైద్యులు శ్రీనివాస్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శివ కేశవులు, సీనియర్ పిఓ మురళి, సంఘమిత్ర సంక్షేమ అధికారులు షకీల్, హరీష్, గోవర్ధన్, ఖలీల్ అహ్మద్, దేవదాసు, సందీప్, కావ్య, కార్మిక నాయకుడు హుమాయిన్, చిలక రాజయ్య, ఆంజనేయులు, సేవ కోఆర్డినేటర్ సాగర్, ప్రసాద్, ఉమర్, కార్మికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కురవి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన రాజ్ పుత్

**మహబూబాబాద్ టౌన్ మే 14 నవభూమి ప్రతినిధి:** డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కురవి మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాలోతు కిషన్ లాల్ రాజపుత్. అతని పేరును కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కురవి మండల కేంద్రంలో డోర్నకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మండల పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు రవలి రెడ్డి, పోట్ల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి పలువురు పోటీదారులు పాల్గొన్నారు. జిల్లా సీనియర్ నాయకులు సోషల్ వర్కర్ బాలు తండ, హరిదాస్ తండ గ్రామానికి చెందిన మాలోతు కిషన్ లాల్ రాజ్ పుత్ పేరుని పరిశీలిస్థున్న కాంగ్రెస్ అధిష్ఠానం. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఆశీస్సులు కూడా ఆయనకు పుష్కలంగా ఉండడంతో మండలంలోని చాలా మంది ప్రజలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు రాజ్ పూత్ యే కురవి మండలానికి అధ్యక్షులుగా కాంగ్రెస్ అదిష్టానం అవకాశం కల్పించాలని అత్యధిక ప్రజలు కోరుకుంటున్నారు. ఈ యొక్క సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య బాలు నాయక్, కాంగ్రస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, కురవి వీరభద్ర స్వామి దేవాలయం చైర్మన్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్ర%శీ%, రజనీకాంత్, బాధవత్ రాము నాయక్, లింగ్య నాయక్ , మురళీ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా పాలమూరి బాలకృష్ణ

### ప్రధాన కార్యదర్శిగా శ్రీహరి ఎన్నిక



**ఇల్లెందు మే 14 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు నియోజకవర్గం ఇల్లందు పట్టణం తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఇమామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ అధ్యక్షునిగా పాలమురి బాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులుగా దాసరి గోపాలకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శిగా దేశావత్ శ్రీహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. నారా చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం అవుతుందని, తెలుగుదేశం పార్టీ తెలంగాణలో తిరుగులేని పార్టీగా నిలిచిపోతుందని అన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ తరఫున పోరాటం చేస్తామని అన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు వెంకటాచారి జన్మదిన వేడుకలు

**పాల్వంచ మే 14 నవభూమి ప్రతినిది:** మునిసిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ నివాసి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి జన్మదిన సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ కాలనీలోని కాపర్తి స్వగృహంలో ఆయన చే కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, మాలోతు కోటి నాయక్, బోలిశెట్టి సాంబయ్య, జొన్నాడ కృష్ణ, రామచంద్రారెడ్డి, కే వెంకన్న, మస్నా శ్రీనివాసరావు, కామాచారి,రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్కను సన్మానించిన మండల కాంగ్రెస్

**ఎర్రుపాలెం,నవభూమి,మే 14:** మండల కేంద్రం ఎర్రుపాలెంలో22 కోట్ల రూపాయ లతో 50 పడకల హాస్పటల్ మంజూరు చేయించి,బుధవారం శంకుస్థాపన కార్య క్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగావారు మాట్లాడు తూ ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రంలోహాస్పటల్ నిర్మాణానికి ఎర్రు పాలెం గ్రామ ప్రజలు,మండలం ప్రజలు విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకపోయిందని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వంలో మండల ప్రజలు అడగానే ఆస్పటల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క కు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మని సుధాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్య క్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, శ్రీనివాసరెడ్డి,మీడియా సెల్ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణరావు,సొసైటీ అధ్యక్షులు మూల్పురి శ్రీనివాసరావు,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాస రావు,ఎర్రుపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస రావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు నాయకులు నంద్రు జనార్దన్,దేవరకొండ చిన్న వెంక టేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్ తదితరులు పాల్గొని భట్టి విక్రమార్క ని ఘనంగా సన్మానించారు.,

## వికసించిన విద్యా కుసుమం నంబూరి మేఘన

**చింతకాని, నవభూమి, మే 14:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన నంబూరి మేఘన( సి బి ఎస్ సి) ఖమ్మం న్యూ ఈరా పబ్లిక్ స్కూల్ పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. 500 గాను 470 మార్కులు సాధించి పందిళ్ళపల్లి గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. పదిలో అద్భుత ప్రతిప కనపరిచిన నంబూరు మేఘనకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు, తన తండ్రి నంబూరు జనార్దన్ రావు ప్రోత్సాహంతోటే పట్టుదలతో చదివానని విద్యార్థి మేఘన తన అభిప్రాయం తెలియజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, చల్ల భద్ర రెడ్డి లింగం రంగారావు, ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, తాళ్లూరి నాగరాజు, ఈర్ల బ్రహ్మయ్య, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు అభినందనలు తెలిపారు.

## అందాల పోటీలను వ్యతిరేకించడం నేరమా?

### అక్రమంగా అరెస్టు చేసిన మహిళా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి

### పిఓడబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ

**గుండాల మే 14 నవభూమి:** ప్రగతిశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మంగళవారం గుండాల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అందాల పోటీల ఫలితంగా రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుందని, రాష్ట్ర ప్రఖ్యాతి చాటవచ్చని మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందని మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు. కానీ వాస్తవానికి మహిళల్ని అందాల పోటీల పేరుతో ఒక మార్కెట్లో వస్తువుగా ప్రదర్శించడం తప్ప మరొకటి కాదని,ఈ అందాల పోటీలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుంది కానీ, ఈరోజు మహిళలు భద్రత లేక ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక సరైన వైద్య సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో మహిళలకు సంబంధించి సమాన పనికి సమాన వేతన చట్టం ఇంకా మహిళా సంక్షేమ చట్టాలు అనేకం ఉన్నాయి. వాటి అమలుపట్ల మహిళల అభివృద్ధి పట్ల దృష్టి పెట్టకుండా అందాల పోటీలు నిర్వహించి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చి పెట్టడం తప్ప మరొకటి కాదని వారన్నారు. మహిళలకు ఉన్న సమస్యలపై దృష్టి పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా స్త్రీల శరీరాలను కొలతలు వేసి ఆత్మగౌరవం పెరుగుతుందని పాలకులు మాట్లాడే విషయాలను అందరూ వ్యతిరేకించాలని, నిరసించాలని వారన్నారు. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ అన్ని మహిళా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసినందుకు వారి పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని, ఈ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని వారన్నారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు కోరం ముత్తక్క, ఈసం విజయ కుమారి, కల్తీ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## మరీదు కిన్నుక్‌ను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు

**చింతకాని, నవభూమి, మే 14:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన మరీదు కృష్ణవంశీ- శ్రావణి దంపతుల కుమారుడు కిన్నుక్ నామకరణోత్సవానికి చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు. మంగళవారం మండల పరిధిలోని కోడుమూరు ఫంక్షన్ హాల్ లో జరిగిన నామకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం తోపాటు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు అలవాల వెంకట నరసయ్య, నెట్టెం గోపి మెట్టు శివ, మెట్టు సుమశ్రీ, మరీదు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎంపీని అవమానిస్తున్న దేవాదాయ శాఖ

### ప్రజల చేత ఎన్నుకోబడిన దళిత ఎంపీ దేవాదాయ శాఖ అధికారులకు కనిపించడం లేదా...?

**కాటారం,మే 14 నవభూమి ప్రతినిధి:**ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నిర్వహిస్తున్న కాలేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత ఫ్లెక్సీల కటౌట్‌లలో దళిత జాతికి చెందిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఫోటోలు పెట్టకపోవడం దళిత జాతిని అవమాన పరచడమే కదా అని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్నానని మైకుల్లో ఊదర గొట్టే మంత్రి శ్రీధర్ బాబు కు ఫ్లెక్సీ లలో, కటౌట్ లలో గడ్డం వంశీ ఫోటో పెట్టకుండా అవమాన పరచడం మంత్రికి కనబడటం లేదా అని అన్నాడు.ప్రజల సొమ్ముతో నిర్వహించే కార్య క్రమానికి ఆయన ఏదో ఇంట్లో సొమ్ముతో నిర్వహిస్తున్నట్టు మంత్రి కి నచ్చిన వారి ఫోటోలను మాత్రమే దేవాదాయ శాఖ ఫ్లెక్సీ లలో పెట్టి ఫ్లెక్సీలు కొట్టించడం మా దళిత జాతిని అవమాన పరచడమే నని ధ్వజమెత్తారు.ఇది పార్టీ వ్యవహారం కాదని దళిత జాతినంతటిని చిన్న చూపుతో చూడడమే నని ఇలాంటి చర్యలు దళితుల పట్ల వ్యవహరించడం సబబు కాదని మరొకసారి ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రత్యక్షంగా వారి విలువను కోల్పోతారని ప్రోటోకాల్ పాటించాలని లేని

యెడల దళిత నాయకుడు గడ్డం వంశీ కోసం పార్టీలకతీతంగా పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

### పింఛన్, రేషన్ కార్డులకై

# సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన

◆ కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఐ

**ఖమ్మం, నవభూమి మే 14:** సంపద పెంచి పేదలకు పంచుతామని చెబుతున్న ప్రభుత్వం ముందుగా సంక్షేమ పథకాలను పేదలందరికీ వర్తింపజేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల -అమలులో రాజకీయ వివక్ష తగదని ఆయన హితవు పలికారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని సమస్యలు - పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం కార్పోరేషన్ కార్యాలయాన్ని -ముట్టడించారు. అంతకు ముందు ప్రదర్శన నిర్వహించారు. కార్పోరేషన్ కార్యాలయంలో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు సిపిఐ కార్యకర్తలకు నడుమ తోపులాట జరిగింది. గేట్లు ఎక్కి లోపలకు వెళ్లేందుకు -ప్రయత్నించిన సిపిఐ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో సిపిఐ కార్యకర్తలు కార్యాలయం ముందు -బైఠాయించారు. ఆందోళనకారులను ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ - వైఫల్యం కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ప్రజలు గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన చేయాల్సిన -అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులకే ఇండ్లను కేటాయించడం ఏ -మేరకు సమాంజసమని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో అనేక ఏళ్లుగా రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. పదేళ్లుగా పింఛన్ను, కొత్త రేషన్ కార్డులకు ప్రజలు -నోచుకోలేదని వెంటనే అర్హులైన పేదలందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందించాలని సురేష్ డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాలుగా పట్టణీకరణ వేగం పుంజుకుందని వ్యవసాయ రంగ సంక్షోభం కారణంగా ప్రజలు జీవనాధారం కోసం పట్టణాలకు వచ్చారని దీనితో మౌలిక వసతుల కల్పన జరగాల్సి ఉందన్నారు. ఖమ్మం కార్పోరేషన్ను -సంబంధించి విలీన గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి నోచుకోవడం లేదని పలు సమస్యలు అపరిష్కృతంగా -ఉన్నాయని సురేష్ తెలిపారు. అపరిష్కృత సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గతంలో పలు మార్లు వినతి పత్రాలు సమర్పించామని అయిన ఫలితం లేకపోవడంతో కార్యాలయ ముట్టడికి నగర సమితి ఆధ్వర్యంలో పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. నగరంలో నివసిస్తున్న పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు సంక్షేమ పథకాల అమలును వివక్షకు తావులేనివిధంగా పేదలకు అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ, పట్టణ పేదల నుంచి ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులకు ఇంత వరకు -మోక్షం కలుగలేదని సురేష్ ఆరోపించారు. దరఖాస్తులను సరైన రీతిలో గుర్తించక మరోసారి దరఖాస్తులు కోరారని అయిన పేదలకు ఫలితం దక్కలేదన్నారు. అద్దెలు భారంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో -నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సురేష్ తెలిపారు. వితంతువు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోని పక్షంలో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని -ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తోట రామాంజనేయులు. మేకల శ్రీనివాసరావు, నగర సహాయ కార్యదర్శులు పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బండి సత్యం, లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, వరదా నర్సింహారావు, కృష్ణమూర్తి, యాకూబ్, నానబాల రామకృష్ణ, శ్రావణ్, బోడా వీరన్న, చానా, జాకీర్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ ఇంటికి బంగారం... కలెక్టర్ ముజమిల్ ఖాన్

**ఎర్రుపాలెం,నవభూమి, మే 14:** మండల పరిధిలోని పెద్దగోపవరం గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని మధిర ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలో పెద్ద గోపవరం గ్రామంలో మా ఇంటి మణిద్వీపం కార్యక్రమాన్ని ఏసి డిపిఓ కృష్ణ శ్రీ ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లఅంటే సమాజంలో అన్ని రంగాలలో పనిచేసే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు.ఆడబిడ్డ పుడితే ఇంటికి బంగారమని అన్నారు. ఈరోజు ఆడపిల్లలు అన్ని రంగాల్లో తమ శక్తి సామర్థ్యాలతో దూసుకుపోతున్నారని తెలిపారు.మగ పిల్లలకు సమానంగా ఆడపిల్లలు కూడా చదివి ఉన్నత స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించా లన్నారు.పెద్దగోపవరం గ్రామానికి చెందిన గూడూరి కోటేశ్వరి లక్ష్మీనారాయణ రెడ్డి లకు కుమార్తె పుట్టింది.జిల్లాలో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రవేశపెట్టిన మా పాప మా ఇంటికి మణిదీపం కార్యక్రమం జిల్లాలో ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి బుధవారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏసిడి పిఓ కృష్ణ శ్రీ తెలిపారు.ఆడపిల్లను పుట్టనిద్దాం, పెరగనిద్దాం,అన్ని రంగాల్లో ముందు నిలుపుదామని కలెక్టర్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఆయన స్వీట్ బాక్స్ పండ్లు ఇచ్చి శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రామ్ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్వో కళావతి భాయి,ఎంపీడీవో సురేందర్,ఐసిడిఎస్ ఎసిడిపిఓ కృష్ణ శ్రీ, సూపర్వైజర్లు టీ సరిత, మధులత,సునీత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### పాండవుల రామనాథం

**బూర్గంపాడు మే 14 నవభూమి:** మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మరియు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యా రాము అన్నారు. బుధవారం బూర్గంపాడు మండల సెంటర్లో సమ్మె పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగినది. సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ వెంటనే ఆపాలని ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులు ప్రజలు సమ్మెలో ముందుండి సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను కాపాడుకొనుటకు అన్ని రంగాల ప్రజా సంఘాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యారా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఉపాధి కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ మే 20 న జరిగే సమ్మెకు వ్యవసాయ కార్మికులు రైతులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు రాయల వెంకటేశ్వర్లు సిఐటియు కో కన్వీనర్ గుంటుక కృష్ణ, కంత్రి ప్రతాప్, పెయింటింగ్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్ శ్రీను, అమాలి సంఘం పంచాయతీ కార్మికులు కేసు పాక రాంబాబు, మందకృష్ణ, కావాలా శంకర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నిధుల దుర్వినియోగంపై కేంద్రానికి ఫిర్యాదు

◆ శ్వేత పత్రం విడుదల చేయాలంటున్న బిజెపి నేతలు

**సత్తుపల్లి, నవభూమి, మే 14 :** సింగరేణి పిఓ ఆధీనంలో ఉన్న నిధుల దుర్వినియోగంపై శ్వేత పత్రం విడుదల చేయాలని లేని పక్షంలో కేంద్ర బొగ్గు గల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామంటున్న బిజెపి నాయకులు. బిజెపి పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణిలో నిధుల దుర్వినియోగం జరుగుతోందన్నారు. సింగరేణి నిధులు పక్కదారి పడుతున్నాయనే అనుమానం ఆయన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ఎవరి జేబులు నింపేందుకు ఇటువంటి నిర్ణయం తీసుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి మాట్లాడుతూ వ్యవసాయ గిడ్డంగుల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ లకు సింగరేణి నిధులు కేటాయించిందన్నారు. ఆ నిధులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో మున్సిపాలిటీ పరిధిలో నీ రాజీవ్ నగర్ కాలనీ క్రీడా ప్రాంగణం లో గిడ్డంగి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసిందన్నారు. శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కళ్యాణ మండపం నిర్మాణం చేపడుతున్నామంటూ స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సింగరేణి నిధులు మంజూరు తో పాటు నిర్మాణ పర్యవేక్షణ బాధ్యత కూడా సింగరేణి పైనే ఉంటుందన్నారు. ఒక్క రైతు కూడా లేని రాజీవ్ నగర్ ప్రాంతంలో గోడౌన్ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. సింగరేణి పిఓ వెంటనే రాజీవ్ నగర్ 7 వార్డు పేరు మీద ఫంక్షన్ హాల్ మంజూరు అయిందా లేక కొత్తూరు గ్రామపంచాయతీ పేరుతో వ్యవసాయ గిడ్డంగి నిర్మాణం మంజు రైందా అనే విషయం వెల్లడించాలన్నారు. సింగరేణి నిధుల దారి మళ్లింపు నిధులు దుర్వినియోగంపై బిజెపి జాతీయ నాయకులు పొంగలేటి సుధాకర్ రెడ్డి ద్వారా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిధులు దుర్వినియోగం పై విచారణ చేపట్టాలని మెమోరాండం ఇవ్వనున్నామన్నారు. ఇప్పటికే స్థానిక యువత క్రీడా ప్రాంగణంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ సుందరీమణుల కోసం సర్వాంగ సుందరంగా పోచంపల్లి

## ట్రయల్ రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

◆ ఇక్కత్ ర్యాంప్ వాక్ కోసం టూరిజం పార్కులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, స్టేట్ డైరెక్టర్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 14 :**ఇక్కత్ నైపుణ్యాన్ని తిలకించడానికి గురువారం పోచంపల్లి టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన ఇక్కత్ రాంప్ వాక్ కోసం ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి తెలిపారు.బుధవారం టూరిజం పార్కులోని ప్రపంచ అందాల పోటీల కంటెస్టెంట్ లో కోసం ఏర్పాటు చేస్తున్న ర్యాంప్ వాక్ సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన భాగంగా ట్రయల్ రన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై వారితో పార్కులు చేసిన ఏర్పాట్లను తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు 25 దేశాల నుండి ఆఫ్రికన్ కంట్రీ లో నుండి హాజరవుతున్నారని వారు తెలిపారు. వారికోసం ఇప్పటికే మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం సిద్ధం చేస్తామని వారు అన్నారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం పార్కు చేరుకున్న వీరి కోసం కోలాటంతో స్వాగతం పలికి ఇక్కత్ శాలువాలతో సన్మానం చేయించి అనంతరం టూరిజం హాల్లో కాసేపు విరామం తీసుకుంటారని వారు తెలిపారు అక్కడ వారికి స్నాక్స్ తీసుకొని అనంతరం టూరిజం పార్కులోని చేనేత మ్యూజియం చేనేత ప్రక్రియ చేస్తున్న తీరని వారు పరిశీలిస్తారని తెలిపారు. ఇక్కడ నుండి చీర తయారయ్యే పూర్తి ప్రక్రియను వారికి వివరిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారుల రూపొందించిన చేనేత వస్త్రాల స్టాల్స్ ని సందర్శిస్తారని అనంతరం ఇక్కత్ వస్త్రాలతో

సుమారు 40 ముంబై మోడల్స్ తో ఏర్పాటు చేసిన ఇక్కత్ రాంప్ వాక్ వారు తిలకించి అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరటానికి సర్వం సిద్ధం చేస్తామని వారు అన్నారు. ఇప్పటికీ ఏర్పాట్లని పూర్తి చేసామని ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సర్వాంగం సిద్ధం చేస్తామని వారు తెలిపారు. ప్రపంచ స్థాయిలో ఇక్కత్ వస్త్రాల వైభవాన్ని చాటేందుకు ఏర్పాటు చేసిన ఈ కళావేదిక చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు డిసిపి ఆకాంక్ష యాదవ్, జిల్లా టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, సిఐ రాములు ఎమ్మార్వో నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు తడక వెంకటేష్, తడక రమేష్ ,భారత లవ కుమార్, పాక మల్లేష్ యాదవ్, మరి నరసింహారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల అప్పగింత

### బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించిన కాటారం పోలీసులు

**కాటారం,ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసు స్టేషన్ పరిధి లో గల దామెరకుంట గ్రామానికి చెందిన కట్ట వెంకటేశ్వర్లు,బస్వాపూర్ గ్రామానికి చెందిన బాసిక కొమురయ్య,రేగులగూడెం గ్రామానికి చెందిన పి.లక్ష్మీకాంత్ ల మొబైల్ ఫోన్లు గత కొద్ది రోజుల క్రితం పోవడంతో వీరంతా కాటారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పిర్యాదు దారులు ఇచ్చిన మొబైల్ వివరాల ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీసులు అనధి కాలంలోనే వెతికి పట్టుకొని బుధవారం రోజున పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్,పి ఎస్ఐ గీతా రాథోడ్ ల ఆద్వర్యంలో బాధితులకు అప్పగించారు.త్వరితగతిన మొబైల్ లు పట్టుకుని బాధితులకు సేవలు అందించడంలో కాటారం పోలీసులు చురుకైన పాత్ర పోషించడం తో మండల ప్రజలు,వ్యాపారస్తులు అభినందనలు తెలియజేశారు.



# మల్కాపురం సర్పంచ్‌కు నివాళులర్పించిన లింగం రాంబాబు

**చింతకాని, నవభూమి, మే 14:** ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామ సర్పంచ్ అంబోజు పుల్లారావుకు చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్కాపురం సర్పంచ్ పుల్లారావు దశదినకర్మకు హాజరైన ఆయన మాట్లాడుతూ తన భార్య సర్పంచ్ గా పనిచేస్తూ మృతి చెందిన నేపథ్యంలో పుల్లారావు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ అభివృద్ధి చేశారని కొనియాడారు. అనారోగ్యానికి గురైన పుల్లారావు హైదరాబాదులో చికిత్స పొందుతున్న నేపథ్యంలో స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వైద్య సేవలు అందించి లక్షా 50వేల రూపాయలు వైద్య ఖర్చుల కింద లబ్ధి చేకూర్చాలని తెలియజేశారు. చింతకాని మండలం గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్ బంధువు కావడంతో స్పందించిన మల్లు భట్టి విక్రమార్క వైద్య ఖర్చులకు చేయూతను అందించడం అభినందనీయమని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పెనుగొండ వెంకన్న, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల కేసు కొట్టివేత

**బూర్గంపాడు మే 14 నవభూమి:** విద్యుత్తు చార్జీలు ప్రజల పైన భారాలు మోపొద్దని పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 2017లో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేసాం.ఆనాడు సిపిఎం పార్టీ నాయకులపై కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టటం వల్ల బుధవారం భద్రాచలం కోర్టు కేసు కొట్టేయడం జరిగింది. ఎన్ని కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన ప్రజల తరఫున నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని ప్రజల తరఫున ఉంటుందని, ప్రజలకి అండగా ఉంటామని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కేసులో ఉన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్ కె అబిదా, కనకం వెంకటేశ్వర్లు, ఎస్ కె హుస్సేన్, బత్తుల గోపాలరావు, మల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలసి నేరుగా గ్రామంలో ప్రజల వద్దకు ఎమ్మెల్యే బిఎల్ఆర్

### సమస్యలు మళ్లీ రాకుండా అధికారులు పరిష్కరించాలి... ఎమ్మెల్యే

**మిర్యాలగూడ నవభూమి, మే 14:-** సమస్యల పరిష్కారానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజలతో బుధవారం సమావేశం నిర్వహించారు. మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామపంచాయతీలో త్రాగునీటి, విద్యుత్ సమస్యలపై అధికారులతో కలసి గ్రామస్థుల సమక్షంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమావేశం నిర్వహించారు. గ్రామస్థుల నుంచి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ కాలనీలో కొత్త బోరు ఏర్పాటు చేయాలని, గడ్డగుడుతండా బోర్ పని చేయడం లేదని, ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె నిర్మించాలని తండా వాసులు కోరారు. ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యకు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. నేరుగా తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకున్నందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ ఎం.రమేష్, మిషన్ భగీరథ, ఆర్డబ్లుఎస్ డిఇఇలు లరవి, వెంకట్ రెడ్డి, విద్యుత్ ఎడిఇ కోడిరెక్క రవికుమార్, కాంగ్రెస్ నాయకులు వి.చలపతిరావు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కుల అహంకారంతోనే ఈటల రాజేందర్‌పై జగ్గారెడ్డి అనుచిత వ్యాఖ్యలు

### ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్:బీజేపీ ఓబీసీ మోర్చా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల ఎంకటేశ్వర్లు

**గరిడేపల్లి-నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రశ్నిస్తే ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గారెడ్డి గారు కుల అహంకారంతో రాజకీయ విలువలను మరచిపోయి ,ఈటెల రాజేందర్ పట్ల తీవ్రమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ,ఈటెల రాజేందర్‌కి బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే బీజేపీ పార్టీ కార్యకర్తలు,బీసీ సంఘాలు నిన్ను బట్టలుడదీసి ఉరికించి ఉరికించి కొడతారని బీజేపీ ఓబీసీ మోర్చా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు-ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమ సమయంలో తన పదవులకు త్యాగం చేసిన ఘనత ఈటెల రాజేందర్ గారిది అని మేకల గుర్తుచేశారు..నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు నిదర్శనం ఈటెల రాజేందర్ అని కొనియాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అండగా పేదల హృదయాలను గెలుచుకున్న ప్రజల నాయకుడు ఈటెల రాజేందర్ అని రవిగౌడ్ అన్నారు .మాఫియాను పెంచి పోషిస్తున్న నువ్వు సమాజంలో చీడ పురుగుల ఉండి నీ కుల అహంకారంతో ఈటల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నవని మండిపడ్డారు..

# మంథనిలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు

◆ మంథని నియోజకవర్గ పరిశీలకులు ఠాకూర్ మణిరామసింగ్

**మహాముత్తారం మే14 నవభూమి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు గారి ఆదేశాలనుసారం బుధవారం రోజు మంథని నియోజకవర్గ పరిశీలకులు ఠాకూర్ మణిరామసింగ్ నియోజకవర్గంలో పర్యటించి ఐదు మండలాల కమిటీలను ఎన్నిక చేయడం జరిగింది. కాటారం డివిజన్ కేంద్రంలోని ఆ పార్టీ సీనియర్ నాయకులు అందె భాస్కరాచారి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మణిరామ్ సింగ్,ఉప్పుల రామకృష్ణయ్య లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహాముత్తారం ,మహదేవపూర్, కాటారం , మలహార్,పలిమెల మండలాల సంస్థాగత ఎన్నికలు నిర్వహించి కమిటీలను ప్రకటించడం జరిగిందని మంథని నియోజకవర్గ పరిశీలకులు మరియు టి.ఎన్.టి. యు. సి రాష్ట్ర కార్యదర్శి ఠాకూర్ మణిరాంసింగ్ గారు వెల్లడించారు .ఈ ఎన్నికలలో మహాముత్తారం మండల అధ్యక్షులుగా అందె భాస్కరాచారి,ప్రధాన కార్యదర్శిగా జాటోత్ మహేష్ నాయక్, కాటారం మండలంఅధ్యక్షులుగా చీర్ల మల్లారెడ్డి,ఉపాధ్యక్షులుగా పల్నాటి బలరాం,ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ రాజశేఖర్, మహదేవపూర్ మండలం అధ్యక్షులుగా పోటు సుశీల, ప్రధాన కార్యదర్శిగా నాగుల ధర్మయ్య, పలిమెల మండలం అధ్యక్షులుగా కాగితపు ముక్తీశ్వర్, నాగుల భారతీ, మలహార్ రావు మండలంఅధ్యక్షులుగా వేలుపుల నారాయణ, ఓదెల బ్రహ్మచారిగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని వారు వెల్లడించారు.రాబోయే

కాలంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలపై గళం మెత్తెందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారు అని , ప్రభుత్వ తీరుపై తిరుగుబాటు తప్పదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అందె భాస్కరాచారి మాట్లాడుతూ..రాజకీయ సంక్షోభాలు తెలుగు దేశం పార్టీకేమి కొత్తకాదని అన్ని రాజకీయ విమర్శలకు ధీటుగా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని పార్టీకి నాయకులనీ తయారు చెయ్యటం కొత్తకాదు తెలుగు దేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం అని నవతరానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్లగూడెం మాజీ యంపీటీసీ సభ్యులు సీనియర్ నాయకురాలు అందె సంధ్యారాణి, బెల్లంపల్లి తెలుగుయువత నాయకులు షేక్ అజ్గర్,గొగర్ల రాజబాబు,వీరితో పాటు ఆయా మండలాల నుండి సుమారు 50 మంది క్రియాశీల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఆత్మగౌరవ చిహ్నం డాక్టర్ పిడమర్తి రవి

◆ సమానతలు లేని సమాజమే ఆయన ధ్యేయం ◆ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు

**మణుగూరు మే 14 నవభూమి ప్రతినిధి:** మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుకలు మూడు దశాబ్దాల ఎస్సి వర్గీకరణ పోరాటంలో 12 శాతం రిజర్వేషన్లు కోసం మొదటి నుంచి పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించి జాతికి అభివృద్ధి పలాలను అందించి, దళిత వర్గాలకు డాక్టర్ పిడమర్తి రవి ఆత్మగౌరవ చిహ్నం నిలిసారని, మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు కొనియాడారు.తెలంగాణ ఉద్యమ సారథి, ఉస్మానియా యూనివర్సిటీ కెరటం దళిత ముద్దుబిడ్డ, రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాదిగ జేఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని బాపూజీ నగర్ లో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన తిరుమల్ రావు కేక్ కట్ చేసి డాక్టర్ పిడమర్తి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం డాక్టర్ పిడమర్తి రవి చేసిన పోరాట ఫలితంగానే చట్ట సభలలో వర్గీకరణ చేసి ఎస్సిల రిజర్వేషన్లు పెంపు కోసమే జరిగిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పలాలు అందరికీ సమానంగా పంచాలి అంటూ మాదిగల న్యాయబద్ధమైన రిజర్వేషన్ల కోసం కోసం మొదటి నుంచి పట్టుబట్టిన నాయకుడు పిడమర్తి రవి అని అన్నారు. సుప్రీంకోర్టు సైతం మాదిగల ఆవేదన, వారి స్థితిగతులు, వెనుకబాటును గుర్తించి.. ఎస్సిల రిజర్వేషన్ల అమలు పరచాలని బాధ్యతను రాష్ట్రాలకే అధికారం ఇచ్చిందని గుర్తు చేశారు.వర్గీకరణ ఉద్యమంలో 12% రిజర్వేషన్లుమాదిగలకు కేటాయించాలనే నినాదంతో రవి ఆధ్వర్యంలో పదేళ్ల కాలంలో ప్రతీ పార్లమెంటు సమావేశాల్లో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలతో మాదిగల ఆవేదనను గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రతి రోడ్డులోనూ జాతి బిడ్డలు విన్పించారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు

అనుగుణంగా మాదిగలకు 12% రిజర్వేషన్ల కల్పన జరిగిందన్నారు. ఉపకులాల నిష్పత్తి ప్రకారం న్యాయం చేస్తేనే వర్గీకరణ ఉద్యమానికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని తెలిపారు.పీడిత దళిత దీన జనుల కోసం తన జీవితమంతా అవిశ్రాంతంగా శ్రమించి, జాతి హక్కుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక నిర్బంధాలను, జైలు జీవితాన్ని గడిపిన ఘన చరిత్ర డాక్టర్.పిడమర్తి రవి కే దక్కిందన్నారు.ఆయన జీవితాన్ని నేటి ప్రతి జాతి బిడ్డ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో రవి అనేక ఉన్నత పదవులు అధిరోహించాలని తిరుమలరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు గుండ్ల వెంకటేశ్వరరావు(జీవి ), డిసిసిబి మాజీ డైరెక్టర్ మాదిగ సంఘం జిల్లా నాయకులు బోయిల్ల రమణయ్య, మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు కన్నెగంటి వేణు, నాయకులు చాపల మడుగు ప్రవీణ్ కుమార్,గుగ్గిళ్ళ మధు, వేంపల్లి సతీష్, సిద్దెల కృష్ణ, మోదుగు తిరుపతి, ఉసికెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి:

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి మే 14 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామానికి చెందిన కళ్లెం పరుశురాములు గౌడ్ కుమారుడుకళ్లెం సౌమ్య రవి కిరణ్ గౌడ్లవివాహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుబుధవారం ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి,వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ,యువజన నాయకులు ,సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు.

# నూతన ఫర్టిలైజర్ షాపును ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి మే 14 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో బత్తిని గోపాల్ కుమారుడు బత్తిని మదన్మోహన్ నూతన శ్రీ సాయిరాం ఫర్టిలైజర్ ను,రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా బుధవారం ఘనంగా ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,తాజా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్,జెడ్పిటీసి పుస్కురి శ్రీనివాస్ రావు,తాజా మాజీ ఎంపిపి నల్లా నాగిరెడ్డి, బోబ్బాల అశోక్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు జిట్టబోయిన కొమురెల్లి, సోషల్ మీడియా నాయకులు జోగు గోపి, జిట్టబోయిన నాగరాజు, గ్రామ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహాముత్తారం మే14 నవభూమి:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గుడిగందుల సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సదవళి తొమ్మిదవ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖయ్యూ %శీ%, ఉప సర్పంచ్ రాజయ్య, మాజీ వార్డు నెంబర్, ఎన్నం నరేష్, సంధి సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌గా ముక్కెర రాజమల్లు నియామకం

**మహాముత్తారం మే14 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కెర రాజమల్లు బుధవారం రోజు కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా నియామకం అయ్యారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు, శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు.

# బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో, ఎన్వీఆర్ పర్యవేక్షణలో ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభం

### యువత సద్వినియోగం చేసుకోవాలి : నూకల వేణుగోపాల్రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, మే 14:-**మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎన్వీఆర్ యూత్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి నేతృత్వంలో ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభించారు. వాలీబాల్, హ్యాండ్ బాల్, ఇతర ఆటలకు సమ్మర్ క్యాంపులో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. వేసవికాలంలో విద్యార్థులకు ఉత్సాహవంతులైన యువకులకు వివిధ క్రీడలపై ఉచిత శిక్షణ ఇచ్చేందుకు బిఎల్ఆర్ బ్రదర్స్ తమ వంతు సహాయ, సహకారాలను అందిస్తుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శిక్షణ ద్వారా క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి వస్తుందన్నారు. సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు ఉచిత శిక్షణ పొందేందుకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు పిల్లలకు పండ్లు, పౌష్టికాహారాం అంద చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మేడ మహేందర్రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎల్.రవి నాయక్, పిడి వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్, సేవాదళ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అడోత్ అశోక్, కోచ్ లు నాగరాజు, గడగోజు అశోక్, ఉపాధ్యాయులు కృష్ణకాంత్, వెంకన్న, జగన్నాయక్ , వడ్డే రాజు, జోహార్నాయక్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**కల్వకుర్తి,మే 14,నవభూమిన్యూస్ :**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములకను ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి మరియు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమించారు.ఈ సందర్భంగా జిల్లెల్ల రాములు ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి తననియమాకానికి సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి హైదరాబాదులో వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞత తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ ఎస్టీలకు తగు న్యాయం చేస్తానని జిల్లెల్ల రాములు అన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు బాలాజీ సింగ్,కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ గోరటి శ్రీను, చిన్న రాం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షానవాజ్, మాజీ సర్పంచ్ లు దామోదర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, హరిశ్వర్ రెడ్డి, రవిగౌడ్, కురమిద్ద రవి, భాస్కర్,చంద్ర కాంత్, వెంకటేష్, సురేష్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం పర్యటన ఏర్పాట్లు పూర్తి

### ఆలయ ఈఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

**భూపాలపల్లి,మే 14 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవ రెడ్డి తెలిపారు.బుధవారం కాళేశ్వరం లో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు,బాంబ్ స్క్వాడ్,ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలు, పర్య వేక్షణ చేయాలని తెలిపారు.మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్,సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించనున్నట్లు తెలిపారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యాన్మయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు.బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత కేసు నమోదు

**జూలురుపాడు, మే 14 (నవభూమి ప్రతినిధి) :**మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోతు సక్రు,కోరం నానయ్య,బల్లెం రంగయ్య అను ట్రాక్టర్ యాజమానులు తమ డ్రైవర్ లైన బానోతు బిక్కు, బానోతు నిఖిల్, సోడే వెంకన్న లతో కలిసి బేతాళ పాడు గ్రామ శివారును గల పెద్ద వాగులో నుండి కూలీల ద్వారా ఇసుకను ట్రాక్టర్లలలో నింపుతుండగా జూలూరుపాడు పోలీసులు మెరుపు దాడి చేసి రెండు ఇసుకతో లోడ్ చేసినటువంటి ట్రాక్టర్ లను ఇసుక లోడ్ చేయడానికి రెడీగా ఉన్న మరో ట్రాక్టర్ ను పంచుల సమక్షంలో స్వాధీనపరుచుకొని వాహన యజమానులు,డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి తెలిపారు.

# మున్సిపల్ కమిషనంకు పలు ప్రధాన సమస్యలపై వినతి

**పాల్వంచ టౌన్ మే 14 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు కల్వర్టులు, సైడ్ కాలువలలో మురికి నీరు పేరుకుపోవడం, మిషన్ భగీరథ పైప్ లైన్, వీధి దీపాలు ఇతర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి గత సంవత్సరం క్రితం బాపూజీ నగర్ లో రెండు కల్వర్టులకు నిధులు విడుదల అయినప్పటికీ కూడా నిర్మించలేదని ప్రజలు ఈ విషయమై ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్యని కలెక్టర్ దృష్టికి కూడా గతంలో తీసుకెళ్లామని చెప్పారు. అదేవిధంగా రజనా కాన్వెంట్, పక్కన హమాలిని కాలనీ నుండి వనమా కాలనీ వెళ్లే ప్రధానం రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కూడా రోడ్డు నిర్మించలేదని పలు ఏరియాలో కాలువలు లేక రోడ్ల పైకి మురుగునీరు చేరి ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కొత్తగా ఏర్పాటు చేసినటువంటి వీధి దీపాలు కొన్ని ప్రాంతాల్లో పనిచేయట్లేదు అని మిషన్ భగీరథ పైప్ లైన్ పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా ప్రశాంత్ నగర్ హమాలీ కాలనీ, వెంగళరావు కాలనీ, ఇంకా కాలనీలకు కలెక్షన్ ఇవ్వలేదని, ఈ సమస్యలన్నిటిని సకాలంలో పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడాలని సమస్యలనుఆయన వివరించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సుజాత సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టా బాబురావు, బిఆర్ఎస్వి సభ్యులు దీపక్, మోహన్ వలి అజ్జు శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో సరస్వతి పుష్కరాల్లో నిత్య అన్నదానం

### వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ

**కాటారం,మే 14 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం – కాళేశ్వరం లో త్రివేణి సంగమం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల్లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో తేది.15/05/2025 నుండి తేది. 26/05/2025 వరకు ప్రతి రోజూ అన్న దాన కార్యక్రమం ఉంటుందని,ఉదయం 8 గంటల నుండి 11 వరకు అల్పాహారం,ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని బుధవారం రోజున నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశాడు.ప్రతి రోజూ పది వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్లు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ తెలిపారు.ఆర్యవైశ్యులు,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సభ్యుల అందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాళేశ్వరం బస్ స్టాండ్ దగ్గర గల జిఏంఆర్ రెసిడెన్సీ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,పుష్కరాలకు వచ్చే భక్తులు తప్పకుండా మా ఆతిథ్యాన్ని స్వీకరించాలని కోరారు.ఈ అన్నదాన కార్యక్రమానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్ చైర్మన్ గా,పది మందితో ఒక కమిటీ నిర్వహించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

# పాలకుర్తి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి నవభూమి మే 14 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లపై పనులపై,అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి నేరుగా పాలకుర్తి రిజర్వాయర్ వద్దకు వెళ్లి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రిజర్వాయర్‌లో మిగిలి ఉన్న బ్యాలెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే చిన్న చిన్న పనులను ముగించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు.రాబోయే వర్షాలకు ముందు రిజర్వాయర్ పనులు పూర్తయితేనే, నీటి నిల్వలు సమర్థంగా వినియోగించుకోవచ్చు. ప్రజలకు మేలు కలగాలంటే ఈ పనుల్లో నిర్లక్ష్యం అస్సలు ఉండకూడదు, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సమయంలో స్థానిక నాయకులు, ఇరిగేషన్ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు కూడా అనుసరించారు.
నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్,దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరి క్రిష్ణ మూర్తి,జిల్లా జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మధార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,గోనె మహేందర్ రెడ్డి,మేడారపు సుధాకర్,గడ్డం బాబు,మంగ శోభన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మహాముత్తారం మే14 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని రామిళ్ళ రజిత–అశోక్ దంపతుల కూతురు రామిల్ల వైష్ణవి నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మండల రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ అనిల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పంగ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

### ◆ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్

**భూపాలపల్లి,మే 14 నవభూమి ప్రతినిధి:** కాళేశ్వరం లో ఈ నెల 15 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం, ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని,పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించు కుంటారని,అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు.మన రాష్ట్రంలో. మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని,భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు.పుష్కరాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి పుష్కర విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ 12 రోజులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాలేశ్వరం దేవస్థానం లోని కళ్యాణ మండపంలో విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు,సిబ్బందితో సమావేశం నిర్వహించి కేటాయించిన విధుల పట్ల దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుతున్నామని,అందుకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు లక్ష కి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.ప్రతి అధికారికి కేటాయించిన లొకేషన్స్ లో ముందస్తు గా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని తెలిపారు.గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి ఆయా శాఖలకు తగు చర్యలు నిమిత్తం సిఫారసు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 15వ తేదీ ఉదయం పుష్కరాలు ప్రారంభ మవుతాయని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుష్కరాలను ప్రారంభించ నున్నారని తెలిపారు.15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ,పుష్కర స్నానం తదుపరి స్వామి వారి దర్శనం,గోదావరి హారతి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారని అనంతరం టెంట్ సిటీ పరిశీలిస్తారని తెలిపారు.కాశీ పండితులతో ప్రత్యేకంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని అన్నారు. కుంభమేళా వెళ్ల లేని వారు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ 12 రోజుల విధులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు.సరస్వతి ఘాట్ మెయిన్ ఘాట్ వద్ద భక్తులు

పుష్కర స్నానాలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.భక్తులకు స్నానాల షవర్లు,బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పిండ ప్రధాన కార్య క్రమాలు చేసేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. స్టాళ్లు,టెంట్ సిటీ, డార్మెటరీ,ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అధికారులు తు.చ తప్పక విఐపి ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కంట్రోల్ రూమ్ కి వచ్చిన సమస్య ను తక్షణమే ఆయా శాఖల అధికారులు దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసు కోవాలని అన్నారు.50 మంది గజ ఈత గాళ్ళు నాటు పడవ లతో పహారా కాస్తున్నట్లు తెలిపారు.విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా 30 షటిల్ బస్సులు నడుపు తున్నామని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులకు రెండు షిఫ్టుల్లో విధులు కేటాయించామని అప్రమత్తంగా ఉండాలని,సమయానికి విధులకు హాజరు కావాలని తెలిపారు.ఎవరైనా

గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విధులు కేటాయించిన సిబ్బందికి భోజన,వసతి ఏర్పాటు చేస్తున్నామని సమయ పాలన పాటించాలని సూచించారు.స్విమ్మర్లు లైఫ్ బాయ్స్, జాకెట్స్ ధరించాలని గోదావరిలో ఏ ఒక్కరు మిస్ అయిన విధులకు ఇబ్బంది కలుగు తుందని అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయశాఖ డైరెక్టర్ వెంకట రావు,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.పవిత్ర సరస్వతి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో స్వయం సహాయక సంఘాల స్టాళ్లు, హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ ఉత్పత్తుల స్టాళ్లు పెద్ద ఎత్తున సందర్శకులను ఆకట్టుకునేలా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాటు చేశారు. స్టాళ్లు. పర్యవేక్షణ కు డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ లను ప్రత్యేక అధికారులుగా నియమించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలు తమ కృషిని ప్రతిబింబించేలా నాణ్యమైన హస్తకళా ఉత్పత్తులు,సేంద్రీయ ఆహార పదార్థాలు, పచ్చలు ఇతర గ్రామీణ ఉత్పత్తులను విక్రయాలు చేయనున్నారు.స్థానికంగా తయారైన ఈ ఉత్పత్తులు పుష్కర సందర్శకుల నుండి విశేష ఆదరణ లభించనుంది. అలాగే టెక్స్‌టైల్ మరియు హ్యాండ్లూమ్ స్టాళ్లలో పట్టు చీరలు,నూలు వస్త్రాలు, డిజైన్ దుస్తులు,చేనేత వస్త్రాలతో కూడిన ప్రత్యేక కలెక్షన్ ప్రదర్శించబడుతోందని పర్యవేక్షణ అధికారులు తెలిపారు.ఈ ప్రాంత హస్తకళల పరంపరను ప్రతిబింబిస్తూ పుష్కర సందర్శకులను ఆకర్షిస్తున్నా యి. ప్రత్యేక ఆకర్షణగా మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు తక్కువ ధరల్లో, నేరుగా ఉత్పాదకుల నుంచి వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్టాళ్లు ఏర్పాటు ద్వారా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బల పడేందుకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు.

# ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**ఎర్రుపాలెం,నవభూమి,మే 14:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రతి ఇంటికి, ప్రతిఊరికి సంక్షేమపథకాలుఅందించింద ని ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క పేర్కొన్నారు.బుధవారం ఎర్రుపాలెంలో 50 పడకలహాస్పిటల్ నిర్మాణానికి శంకు స్థాపనచేసిఅనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కలతో సహా త్వరలో వెల్లడిస్తామని అన్నారు.ప్రతి ఒక్కరికి ఇల్లుఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు ప్రజలను మోసం చేశారని విమర్శించారు.తమ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇల్లులేని వారందరికీఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని,రైతు రుణమాఫీ,రైతు భరోసా,రాజీవ్ యువవికాసం,సన్న బియ్యం పథకాల ద్వారా ప్రతి ఇంటికి వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు.ప్రతి ఇంటికి,ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కలతో సహాత్వరలోవెల్లడిస్తాం అన్నా రు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ నాయకులు 7 లక్షల కోట్ల అప్పులుచేసి రాష్ట్రాన్ని గాలికి వదిలే సారని అన్నారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజాప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వైద్యశాఖకు 11,600 కోట్లు ఖర్చు చేస్తు న్నామని రాబోయే రోజుల్లో వైద్య రంగా నికిమరింత నిధులుకేటాయిస్తాంఅన్నారు.ప్రజాప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లులేనివారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్స రం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు నిర్మిస్తున్నామని,దీనికోసం 22,500 కోట్లు కేటాయించాం అన్నారు.అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరాగిరి జలవికాసంద్వారా ఉచితంగా బోర్లు,పంప్ సెట్లు,సోలార్ విద్యుత్తు,పామ్ ఆయిల్,అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు.ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళ లను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీలేని రుణం అందజేశామన్నారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు.గతం లో పెద్ద రోగంవస్తే ఇల్లువాకిలిఅమ్ము కోవా ల్సిన పరిస్థితి ఉండేది అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పదిలక్షలకు పెంచి కొత్త చికిత్స లను రాష్ట్ర ప్రజలకు ప్రజాప్రభుత్వం

అంది స్తున్న పెద్ద భరోసా అన్నారు.తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం,అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించామని,ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాంఅన్నారు.ఈపాఠశాలల నిర్మాణా నికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలి పారు.తెల్లరేషన్ కార్డు ఉన్నపిల్లలుచదు వు కుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు.500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్,2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,మహిళలకు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం,మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతతమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించామని,జూన్ 2న మంజూరు లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ పథకం ద్వారా ఐదు లక్షలమంది నిరు ద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీడిప్యూటీసీఎంఅన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ముజా మిల్ ఖాన్,ఆర్డీవో,తాసిల్దార్ ఉషా శారద, ఎంపీడీవో సురేందర్,జిల్లా వైద్యశాఖ అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాయల నాగే శ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు సుధాకర్రెడ్డి,బండారునరసింహారావు, చావా రామకృష్ణ,తదితర నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పిఎ వెంకట్ రెడ్డి మాతృవియోగంతో పరామర్శించిన మండలి చైర్మన్ , కలెక్టర్, అదనపు కలెక్టర్

**మిర్యాలగూడ నవభూమి, మే 14:–** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెంకట్ రెడ్డి మాతృమూర్తి రంగమ్మ స్వర్గస్థులైనా విషయం తెలిసి మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెంలోని తన నివాసానికి వచ్చి వెంకట్ రెడ్డి కుటుంభ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, గుడిపాటి సైదులు బాబు.

# మృతుల కుటుంబాలకు మాజీమంత్రి ఎర్రబెల్లి పరామర్శ

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి మే 14 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం గోపాలపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులుచెరిపెల్లి కిష్టయ్య గుండె పోటుతో మరణించగా,విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుబుధవారం బాధితుని ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి,నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు.అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా,బాధితుని ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,బోబ్బాల అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి,జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలి

**కోస్గి–నవభూమి:** రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలని వ్యవసాయ పాలిటెక్నిక్ కళావాల శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం గుండుమాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాలెం వ్యవసాయ పాలిటె క్నిక్ శాస్త్రవేత్తలు పరిమళ్ కుమార్, జేడీ సరిత మాట్లా డుతూ.. రైతులు పంట మార్పిడిని అవలంభించి పప్పు, తృణ ధాన్యాలను మార్చి వేసుకోవాలని సూచించారు. నేల సారాన్ని పెంచు కోవడం, భూ పరిరక్షణ, నీటి సంరక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. యూరియాను తగ్గించి పచ్చిరొట్ట ఎరువులను వాడాలన్నారు. రసాయన మందులకు బదులుగా జీవన రసాయ నాలు, జీవ ఎరువులు వాడడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో డీఏవో జాన్ సుధాకర్, జిల్లా పశు వైద్యా ధికారి ఈశ్వర్‌రెడ్డి, జిల్లా హార్టికల్చర్

అధికారి హర్షవర్ధన్, ఏవోలు రేష్మారెడ్డి, రామకృష్ణ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.పెద్దకొత్తపల్లి: పంట మార్పిడి చేపడితే అధిక దిగుబడులు పొందవ చ్చునని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం శాస్త్రవేత్తల బృందం వెల్లడించిం ది. పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామంలో మంగళవా రం 'రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. శాస్త్రవేత్త డాక్టర్ కే.రామకృష్ణ మాట్లాడుతూ పంటల్లో ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు.